

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం, 15, నవంబర్ 2026

ఇంటర్ బోర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ఇంటర్మీడియట్ బోర్డును పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసే ప్రతిపాదన నేపథ్యంలో బోర్డులో పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యో గుల ప్రయోజనాలకు భరోసా కల్పించాలని తెలం గాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొ న్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలు, సర్వీస్ ప్రయోజనాలు, ఉద్యోగ భద్రత, తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలన్నారు. క్రమబద్ధీకరణ అయిన జూనియర్ లెక్చరర్ల ప్రొబేషన్ డిక్లరేషన్ వెంటనే చేయాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ డైరెక్టర్ అభిలాష అభినవను శనివారం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, ఇతర జేఏసీ నాయకులు కలిసి ఇంటర్మీడియట్ బోర్డును పాఠశాల విద్యాశాఖలో విలీనం, క్రమ బద్ధీకరణ అయిన జూనియర్ లెక్చరర్ల ప్రొబేషన్ డిక్లరేషన్, తదితర అంశాల గురించి చర్చించారు. 2023లో క్రమబద్ధీకరణ ద్వారా ఉద్యోగ భద్రత పొందిన జూనియర్ లెక్చరర్ల ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రక్రియలో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందన్నా రు. దీని వలన అర్హులైన అధ్యాపకులు మానసికం గా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశా రు. ఇంటర్మీడియట్ బోర్డులో ప్రస్తుతం ఒకే జాయింట్ సెక్రటరీ పోస్టు ఉండటంతో పరిపాల నా పనిభారం పెరిగిందన్నారు. దీనివల్ల విద్యార్థు లకు అందించాల్సిన సేవల్లో జాప్యం జరుగుతోం దని వివరించారు. దీనిపై డైరెక్టర్ సానుకూలం గా స్పందిస్తూ త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుం టామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి దృష్టికి ఉద్యోగుల సమస్యలు

ఇంటర్మీడియట్ బోర్డు విలీనం నేపథ్యంలో ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లుగా ఈ సంద ర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. డైరెక్టర్‌ను కలిసి అనంతరం బోధన, బోధ నేతర ఉద్యోగులతో ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో లచ్చిరెడ్డి మాట్లా డారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుంద న్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బోధన, బోధనేతర ఉద్యోగుల ప్రయో జనాలను కాపాడేందుకు జేఏసీ ఉద్యోగుల పక్షాన ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు యారా కుమార స్వామి, మోహన్, ఇంటర్మీడియట్ బోర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సేవకు సత్కారం

డా.జీవీ సేవలకు ముగ్దుడైన రాష్ట్ర గవర్నర్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నిస్వార్థపు సేవకు నిజమైన గౌరవం దక్కింది..ఎవరెటు పోతే నాకెందుకులే అనుకునే నేటి రోజుల్లో ఒక పవిత్రమైన లక్ష్యంతో సమాజం బాగుండాలి..అందులో నేనుండాలి..అనుకునే వారు చాలా అరుదుగానే ఉంటారు. వారిలో డా.గోంగూర వెంకటేశ్వర్లు (డా.జీవీ) మొదటి వరుసలో నిలుస్తారు. ప్రపంచాన్ని కబళిస్తున్న పారాక్వాట్ గడ్డిమందును నిషేధించాలని వంద గ్రామాల్లో ప్రజలను జాగరూకులను చేయడం, ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం. .డ్రగ్స్‌నుండి యువతను కాపాడుకుందాం.. ఎలాంటి రుగ్మతలు లేని సమాజాన్ని నిర్మిద్దాం అంటూ పల్లెపల్లెనా ఆయన వేసిన అడుగులు భవిష్యత్తు తరాలకు బంగారు వేసేలా వేనోళ్లా ప్రతిధ్వనిస్తున్నాయి. అందుకే ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో గత 20ఏండ్ల చరిత్రలో ఎన్నడూలేని విధంగా పోటీలో నిలవడమే కాకుండా తన ప్యానెల్‌లో ఉన్న 15స్థానాలను ఏకపక్షంగా గెలుపురుచి చూశారు. దాదాపు 15ఏండ్లుగా కన్సల్‌టెన్సీ ఫీజు లేకుండా పేదలకు ఆయన అందిస్తున్న శ్రీరక్ష హాస్పిటల్ సేవలకు గాను ప్రజలు డా.జీవీని అక్కున చేర్చుకున్నారు. ఈక్రమంలోనే తాజాగా తెలంగాణ గవర్నర్ శివ్‌ప్రసాద్ శుక్లా చేతుల మీదుగా రాజ్‌భవన్ మురిసేలా గౌరవ సన్మానాన్ని పొందారు. ఈ సందర్భంగా డా.జీవీకి ఖమ్మం జిల్లా ప్రజలు, ప్రముఖులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్యనిపుణులు, రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం అభినందనలు తెలిపింది.

డా.జీవీ సేవలను అభినందించిన గవర్నర్

ఖమ్మం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డా. గోంగూర వెంకటేశ్వర్లు (డా.జీవీ) హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఇదే కార్యక్రమంలో కొల్లా రవీంద్ర తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డా. జీవీ చేపట్టిన వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లా అభినందించారు.ఈ వేడుకలో ఐఏఎస్ దానకిశోర్, పాల్గొన్నారు.



జర్నలిస్టుల ధర్నాను విజయవంతం చేయండి



వనం నాగయ్య, కెరటం న్యూస్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని, ఎన్నికలో ఇచ్చిన జర్నలిస్టుల స్థలాల హామీని అమలు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలో శనివారం టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వాలు ఎన్ని మారిన కూడా జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని వారి ఆశలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం ఈనెల 16న సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు

రెవెన్యూ ఉద్యోగులకు అన్ని స్థాయిల్లో

పదోన్నతి కల్పించండి

సీసీఎల్ఏను కోరిన రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రెవెన్యూ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు అన్ని స్థాయిల్లో పదోన్నతులు కల్పించాలని రెవెన్యూ ఉద్యో గుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. చాలా రోజులుగా పెండింగ్లో ఉన్న అన్ని రకాల సమస్యల ను సైతం పరిష్కరించా లన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25అదనపు కలెక్టర్ల పోస్టులను డిప్యూటీ కలెక్టర్లతో నింపా లని కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ), భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) లోకేష్కుమార్ను శనివారం రెవె న్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో తెలంగాణ తహశీల్దార్స్ సోసియేష న్ (టీజీ టీఏ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు, తెలంగాణ రెవెన్యూ సర్వీ స్ అసోసియేషన్ (టీజీఆర్ఎస్ఏ) అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, తెలంగాణ గ్రామ పాలన అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు కలిసి రెవెన్యూ ఉద్యోగులకు పదోన్నతుల కల్పిం చాలని, సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ వినతి పత్రం అంద చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 అదనపు కలెక్టర్ల పోస్టులను డిప్యూటీ కలెక్టర్లతో నింపా లని ఈ సందర్భంగా వి.లచ్చిరెడ్డి కోరా రు. రాష్ట్రంలో జరుగుతున్న భూముల రీ సర్వేకు సంబం ధించిన బడ్జెట్ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. తొలగించిన కంప్యూటర్ ఆపరేటర్లను విధు ల్లోకి తీసుకోవాలన్నారు. 61ఏళ్లు నిండిన వీఆర్ఏల కు సైతం న్యాయం చేయాలన్నారు. చాలా రోజులుగా పెండింగ్ లో ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియను వేగ వంతం చేయాలన్నారు. 85 మంది తహశీ ల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పిం చాలన్నారు. అదే విధంగా సీనియర్ అసిస్టెంట్ నుంచి డిప్యూటీ తహశీల్దార్గా, డిప్యూటీ తహ శీల్దార్ నుంచి తహశీల్దార్గా వరకు పదోన్నతు లను కల్పించాలని కోరారు. జీఓ నం.81రాక ముందు మృతి చెందిన ఉద్యోగుల కుటుంబా లకు కారుణ్య నియామకాలు చేపట్టాలని లచ్చి రెడ్డి కోరారు. రికార్డు అసిస్టెంట్లుగా చేస్తున్న జీపీఓలకు జూనియర్ అసిస్టెంట్ స్కేల్ ఇవ్వా లన్నారు. దీంతో పాటు జీపీఓలను సొంత నియోజకవర్గాలకు బదిలీ చేయాలన్నారు. రెవెన్యూ విభాగం అంటేనే ప్రొటోకాల్, జనర ల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థ ఉంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ పాలన అధికారులు, ఇతర రెవెన్యూక్షేత్రస్థాయి సిబ్బందికి మీప్రామాణం యాప్ ద్వారా నిర్దే శిత సమయాల్లో తప్పనిసరిగా హాజరునమోదు చేయాలనే నిబంధన నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతున్నాం. రెవెన్యూ ఉద్యోగు ల విధుల స్వభావం దృష్ట్యా ప్రతిరోజూ ఉద యం 10.30 గంటలకు కార్యాలయానికి హాజరై, సాయంత్రం 5 గంటలకు విధుల ముగింపు నమోదు చేయడం అన్ని సందర్భా ల్లో సాధ్యం కాదని గుర్తు చేశారు. ఈ విధా నంపై పునరాలోచన చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ కు అభినందనలు



ఖమ్మం , కెరటం న్యూస్

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న మైనారిటీ గురుకుల పాఠశాల-2 ప్రిన్సిపల్ పి. సీతామహాలక్ష్మిని జమాతే ఇస్లామీ హింద్ మహిళా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలో నిర్వహించిన కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం పీఆర్ కన్వీనర్ హాజిరా సదఫ్, సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం, పీఆర్ సభ్యులు జహెరా ఫాతిమా, ఫైజా ఇరం,షబానా తదితరులు ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మికి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందించారు. అనంతరం హాజిరా సదఫ్ మాట్లాడుతూ.. విద్యార్థినుల కు నాణ్యమైన విద్యను అందించడం, విద్యా ప్రమాణాలను పెంపొందించడం, వారి సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ చేసిన విశేష కృషికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ అవార్డు ఆమె అంకితభావానికి, నిరంతర కృషికి నిదర్శ నమని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ అఖిల, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అనిత ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు జమాతే ఇస్లామీ హింద్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

బ్రెయినీ స్టార్స్ పాఠశాలో ఘనంగా బాలల దినోత్సవం



ఖమ్మం , కెరటం న్యూస్

ఖమ్మంలోని వీడీఓస్ కాలనీ, గట్టయ్య సెంటర్లో ఉన్న బ్రెయినీ స్టార్స్ మాంటిస్సోరి పాఠశాలో నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జైనుల్ పాషా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుం టామని తెలిపారు.పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, మంచి నడవడిక, సమయపాలన, కష్టపడి చదివే అలవాట్లను పెంపొందిం చుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత, నైతిక విలువలు, సేవాభావం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు ప్రోత్సాహాన్నిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.

సెయింట్ థెరిస్సాలో

ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



ఖమ్మం , కెరటం న్యూస్

చింతకాని మండలంలోని సెయింట్ థెరిస్సా హై స్కూల్ లోని పాఠశాలో నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ బ్రదర్ స్టీఫెన్, కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుం టామని తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, మంచి నడవడిక, సమయపాలన, కష్టపడి చదివే అలవాట్లను పెంపొందిం చుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత, నైతిక విలువలు, సేవాభావం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సాహాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జోషి బర్త్డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.





ఆకట్టుకున్న బ్లూడే

పాఠశాలలోని ఘనంగా బ్లూడే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చిన్నారులు బ్లూ డ్రెస్ లో, బ్లూ కలర్ కు ఉన్న ప్రత్యేకతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.